## పోలీసు సిబ్బంది ఆయుధాలపై పరిజ్ఞానం పెంచుకోవాలి: జిల్లా ఎస్పీ



ఫైరింగ్ చేస్తున్న
వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

### ఫైరింగ్ పై పోలీసు అధికారులకు, సిబ్బందికి శిక్షణ..

**వనపర్తి క్రైమ్,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది తమ విధుల్లో వినియోగిస్తున్న ఆయుధాల పని తీరుపై పరిజ్ఞానం పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి అన్నారు. గురువారం ఉదయం జిల్లా రిజర్వ్ ఇన్స్పెక్టర్ జగన్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు అధికారులు సిబ్బందికి జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం ఎర్రవల్లి 10వ పెటాలియన్ ఫైరింగ్ రేంజ్‌లో ఈ ఏడాది ఫైరింగ్ ప్రాక్టీసు 3రోజులు నిర్వహించారు. ఈ ఫైరింగ్ ప్రాక్టీసులో పోలీసులు వారి విధుల్లో వినియోగించే ఆయుధాలతో ఫైరింగ్ ప్రాక్టీసులో చేయించారు. ఒక్కొక్కరికి 10రౌండ్లు ఫైరింగ్ చేసే అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ స్వయంగా పాల్గొని జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందితో కలిపి ఫైరింగ్ చేసి ఆయుధ నైపుణ్యాన్ని పరీక్షించుకున్నారు. అదే విధంగా ఫైరింగ్ ప్రతిభను కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది, విధి నిర్వహణలో వినియోగించే ఆయుధాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయుధాలను క్రమం తప్పకుండా శుభ్రపరుచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఏఎస్పీ షాకీర్ హుస్సేన్, డీఎస్పీ ఆనంద్ రెడ్డి, ఆత్మకూరు సీఐ రత్నం, జిల్లాలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ఫైరింగ్‌లో పాల్గొన్న జిల్లా పోలీసు అధికారులు

మహబూబ్‌నగర్

వార్త
నాగర్‌కర్నూల్ /వనపర్తి /జోగులాంబ గద్వాల /నారాయణపేట

## రైతుల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం..

### రైతులు పండించిన ప్రతి వరి గింజను కొంటాం..

### దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి..

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** రైతు సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపట్టినట్లు దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. గురువారం కొత్తకోట మండలం పాలెం గ్రామంలో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని, రైతు బంధు, రైతు భీమా, సబ్సిడీ యంత్రాలు, వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని ప్రతి ఎకరాకు సాగునీరు అందించి పాడి పంటలలో తెలంగాణ రైతులు సుభిక్షంగా, ఆర్థికంగా ఎదిగేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎంతో దోహదపడిందని ఆయన గుర్తు చేశారు. కొనుగోలు కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సింగిల్‌విండో సిబ్బందిని ఆదేశించారు.



పాలెం గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని
ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

**మృతి చెందిన రెండు కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం...**

అనంతరం పాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త లక్ష్మయ్య కూతురు భారతి వారం రోజుల క్రితం మృతి చెందారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదే గ్రామానికి చెందిన కురుమూర్తి కూతురు వర్షిని కూడా ఇటీవలె మృతిచెందడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్, డీసీసీబీ డైరెక్టర్ కొట్టం వంశీధర్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మెన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, బీఆర్ఎస్ నాయకుడు గడీల ప్రశాంత్, అమ్మపల్లి బాలకృష్ణ, కొండారెడ్డి, తదితరులు ఉన్నారు.



మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి
ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల

## మహబూబ్‌నగర్‌ను మరింత అభివృద్ధి చేస్తాం..!

- ఉద్యోగుల సహకారం మరువలేనిది..
- ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి డా.వీ శ్రీనివాస్‌గౌడ్
- టీఎన్‌జీవో నూతన భవనం ప్రారంభం
- మరో ఫ్లోర్ నిర్మాణానికి రూ.50లక్షలు మంజూరు
- హాజరైన ఎంపీ మన్నె, కలెక్టర్ రవినాయక్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 20,ప్రభాతవార్త:**రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రతి ఒక్క ఉద్యోగి సహకరించడం వల్లే తెలంగాణ వచ్చిందని ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని నూతనంగా నిర్మించిన టీఎన్‌జీవో భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం టీఎన్‌జీవో డైరీని ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణలో టీఎన్‌జీవోలది పెద్దన్న పాత్ర అన్నారు. తెలంగాణ సాధనలో ఉద్యోగులు, పెన్షనర్లు, ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉన్నదని అందుకే ఉద్యోగులను ప్రభుత్వం కడుపులో పెట్టుకుని చూసుకుంటుందన్నారు. అడిగిన దానికంటే ఎక్కువ పీఆర్సీ ఇచ్చారని, అదేవిధంగా రెండో పీఆర్‌సీలో సైతం ఎక్కువే ఇచ్చారని, దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో జీతాలు ఉన్నాయని తెలిపారు. సెంట్రల్ పీఆర్‌సీ కంటే ఎక్కువ జీతాన్ని రాష్ట్రంలో ఇస్తున్నామన్నారు. అయినప్పటికీ మూడు నెలల జీతం ఆదాయ పన్ను రూపంలో పోతుందని, సీపీఎస్ పెన్షన్ కేంద్రం తీసేయడంపై మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. వీటి హక్కుల సాధనకై కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంఘం సభ్యులు నిష్పక్షపాతంగా పని చేయాలని అన్నారు. కొత్తగా నిర్మించిన టీఎన్‌జీవో భవనం భవిష్యత్తులో మరిత డిమాండ్ రావాలని, మరో ఫ్లోర్ నిర్మించేందుకు రూ.50లక్షలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఎంతో ప్రగతతి సాధించామని, గతంలో తాగడానికి కూడా 14రోజులకు ఒక సారి మంచి నీళ్లు రాని పరిస్థితి ఉండేదన్నారు. ఉద్యోగుల కృషితోనే రాష్ట్రం పురోగతి సాధించిందని, కేంద్రం నుంచి ఎన్నో అవార్డులు తీసుకున్నామన్నారు. మే6న ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జిల్లాకు రానున్నారని, ఈ సందర్భంగా ఐటీ టవర్ ప్రారంభించనున్నారని పేర్కొన్నారు. అక్కడే ప్రారంభించనున్న లిథియం గిగా సెల్ కంపెనీతో ఎలాంటి పొల్యూషన్ ఉండదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కావాలనే కొందరు దుర్మార్గులు పని గట్టుకుని ఉల్టా ప్రచారం చేస్తున్నారని ప్రజలు గమనించాలన్నారు. ఐటీ టవర్‌లో ఏర్పాటు చేయనున్న పరిశ్రమల వల్ల రానున్న మూడేండ్లలో 30వేల ఉద్యోగాలు వస్తాయన్నారు. త్వరలో కేసీఆర్ అర్బన్ ఎకో పార్క్ నుంచి మైసమ్మ దేవస్థానం వరకు నైట్ జంగిల్ సఫారీ ప్రారంభించనున్నామని తెలిపారు. ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఉద్యోగులు పాత్ర వెలకట్ట లేనిదన్నారు. దేశానికే ఉద్యోగులు వెన్నెముక వంటి వారన్నారు. అనంతరం కలెక్టర్ రవినాయక్ మాట్లాడుతూ టీఎన్‌జీవో సంఘంలో 4వేల మంది సభ్యులు ఉన్నారని, తోటి ఉద్యోగులకు సహాయం చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ కష్టపడి పని చేస్తూ మంచి ఫలితాలు సాధించడంపై కలెక్టర్ అభినందించారు. అభివృద్ధి పనుల అమలులో కలిసికట్టుగా పని చేస్తే మరింత ముందుకుసాగుతామన్నారు. అనంతరం టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్, కార్యదర్శి ప్రతాప్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజీవ్‌రెడ్డి, చందర్‌నాయక్, మాజీ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవో జిల్లా కార్యవర్గం అతిథులను గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, కేంద్ర టీఎన్‌జీవో సంఘం కోశాధికారి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ తాటి గణేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రహెమాన్, కౌన్సిలర్ పుష్పావతి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



డైరీ ఆవిష్కరిస్తున్న మంత్రి, ఎంపీ, కలెక్టర్

## కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి...

- దేశంలో లేని పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయి..
- ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- ఎంపీ పోతుగంటి రాములు, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:**బీఆర్ఎస్ పార్టీ ప్రజారంజక పాలన చూసి ఓర్వలేని విపక్షాలు ప్రభుత్వంపై దుమ్మెత్తిపోయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, ఎంపీ పోతుగంటి రాములు, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలు అన్నారు. విపక్షాల కుట్రలను ఎప్పటికప్పుడూ ధీటుగా ఎదుర్కొని వాటిని ధీటుగా తిప్పికొట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కంకణబద్ధులై ఉండాలని వారు పిలుపునిచ్చారు. గడిచిన 9 ఏళ్ళ కాలంలో తెలంగాణ ప్రగతిపథంలో దూసుకుపోతుందని, సాధించిన అభివృద్ధి, ప్రభుత్వంకు లభిస్తున్న ప్రజల మద్దతును చూసి జీర్ణించుకోలేని విపక్షాలు విషం చిమ్మే కార్యక్రమాలకు తెర లేపారని వారు దుయ్యబట్టారు. ఉప్పునుంతల మండలంలోని జప్తి సదగూడలోని ఫంక్షన్‌హాల్‌లో ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, ఎంపీ పోతుగంటి రాములు, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలతో పాటు పలు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలు హాజరయ్యారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసి ఆత్మీయ సమ్మేళనాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ విప్, అచ్చంపేట గువ్వల బాలరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. తెలంగాణలోని ప్రతి ఇంటికీ బీఆర్ఎస్ పథకాలు చేరుతున్నాయని, ఇది ప్రజలకు మరింతగా వివరించేందుకు క్షేత్రస్థాయి నుండి పైక్యాడర్ వరకు పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ప్రతికార్యకర్త పార్టీకి అంకితభావంతో పనిచేసి ప్రత్యేక గుర్తింపు పొందాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీకి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీని భయపెట్టే కుట్రలకు తెర లేపిందని, ప్రజల మద్దతు బలంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీని ఎవ్వరు ఏమీ చేయలేరన్నారు. అనంతరం ఎంపీ పోతుగంటి రాములు, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలు మాట్లాడుతూ బిజేపి, కాంగ్రెస్, ఇతర పార్టీలు ఎన్ని కుట్రలకు ప్రయత్నించినా ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్‌పార్టీ వాటిని సమర్థవంతంగా తిప్పికొడుతుందన్నారు. మారుమూల గ్రామాలలో మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయంటే అది ప్రభుత్వ కృషివల్లే సాధ్యమైందన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాల నినాదంతో ఏర్పడిన ప్రత్యేక రాష్ట్రం నేడు ఆశయసాధన కోసం పరుగులు పెడుతూ అనతికాలంలోనే ఎంతో ప్రగతి సాధిస్తుందని వారు కొనియాడారు. తెలంగాణ సాధించిన అభివృద్ధి స్ఫూర్తితో బీఆర్ఎస్‌పార్టీ జాతీయ రాజకీయాలలోకి ప్రవేశించిందని, దేశ రాజకీయాలలో బీఆర్ఎస్‌పార్టీ విజయం సాధించడం తథ్యమని పలువురు ధీమా చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు ఉన్నారు.



నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళన
కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

## అగ్నిమాపక సేవలు ఎంతో విలువైనవి..

- త్వరలో జడ్చర్ల,మహబూబ్‌నగర్‌లో కొత్త ఫైర్ స్టేషన్లు
- అగ్నిమాపక వారోత్సవాల్లో
ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వెల్లడి




అగ్నిమాపక వారోత్సవాల్లో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 20,ప్రభాతవార్త :** విపత్తు సమయాల్లో ప్రజల ప్రాణాలను కాపాడడంతో అగ్ని మాపక సేవలు ఎంతో విలువైనవని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈనెల14నుంచి 20వరకు జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో భాగంగా గురువారం మహబూబ్‌నగర్ జిల్లా అగ్నిమాపక కార్యాలయంలో ముగింపు సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 24గంటలూ విధుల్లో ఉంటూ అర్ధరాత్రి సమయాల్లో సైతం విషయం తెలిసిన వెంటనే ప్రాణాలు, ఆస్తులు అగ్నిపాలు కాకుండా రక్షించడంతో ముందుంటారని పేర్కొన్నారు. జిల్లాలోని జడ్చర్ల, మహబూబ్‌నగర్‌లో ఫైర్ స్టేషన్లు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి సుధాకర్, కౌన్సిలర్ మునిరుద్దీన్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల కబ్జాతో అవినీతికి పాల్పడ్డ మంత్రి నిరంజన్ రెడ్డిని

## సస్పెండ్ చేసే వరకు బీజేపీ పోరాటం ఆగదు..

- చండూరు శివారులో 80ఎకరాల పట్టా భూమికి 160 ఎకరాలకు ప్రహారీ గోడ ఎందుకు వచ్చింది..?
- ఎంఆర్ఓ కార్యాలయం తగలబెట్టడం వెనక ఉన్న కారణాలు ఏమిటి దానికి ముందు, వెనక జరిగిన మతలబు ఏంటి.?
- మంత్రి చెప్పిన టైంకు అన్ని ఆధారాలతో బహిరంగ చర్చకు బీజేపీ నాయకులు సిద్ధం..
- ఈనెల 24న జిల్లాలోని 19మండలాల్లో ఎంఆర్ఓ కార్యాలయాల ముందు మంత్రిని సస్పెండ్ చేయాలని పెద్దఎత్తున ధర్నా..

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు డా.ఎ.రాజవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మానవపాడు మండలం చండూరు శివారులలో మంత్రి తన కుమార్తెల పేరిట కొన్న పట్టా భూమి 80 ఎకరాలు అయితే 160 ఎకరాలకు ప్రహారీగోడ ఏవిధంగా నిర్మించారు, ఆర్డీఎస్ కు కేటాయించిన ప్రభుత్వ భూమి ఆక్రమణ, కృష్ణా నది లోపల నిర్మాణాలు చేసింది వాస్తవం కాదా, ఎంఆర్ఓ కార్యాలయం తగలబడడానికి కారణాలు ఏంటి? దానికి ముందు, వెనక జరిగిన మతలబు ఏంటో మంత్రి బయటపెట్టాలని వారు డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ మాట్లాడుతూ వనపర్తి నల్లచెరువులో మంత్రి నిరంజన్ రెడ్డి బినామీ అక్రమంగా వందల మీటర్లు లోపలికి వెళ్లి నిర్మాణాలు చేయడం కారణంగా గత వర్షాకాలంలో జమ్మిచెట్టు, బాలానగర్ కాలనీలన్నీ మునిగిపోయి ప్రజల ఆస్థి నష్టం జరిగింది వాస్తవం కాదా మంత్రి వనపర్తి పట్టణ ప్రజలకు తెలపాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నారాయణ మాట్లాడుతూ మర్రికుంట ఆంజనేయస్వామి దేవాలయం పక్కన కుంట కింద వ్యవసాయభూములు లేకపోయిన కట్టసుందరీకరణ ట్యాంక్ బండ్ పేరుతో టెండర్లు పిలవకుండా కట్ట నిర్మాణం జరిపి అడ్డగోలుగా బిల్లులు చేసుకున్న అవినీతి గురించి మంత్రి ప్రెస్‌మీట్ పెట్టి ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ జింకల కృష్ణయ్య మాట్లాడుతూ బీజేపీ జిల్లా కమిటీ తరుపున ఈప్రెస్ మీట్ ద్వారా మేము చేస్తున్న ఆరోపణలపై ఆధారాలతో సహా చర్చకు సిద్ధంగా ఉన్నామని, మంత్రి చెప్పిన టైం కు, చెప్పిన ప్లేసుకు రావడానికి బీజేపీ కమిటీ సిద్ధంగా ఉన్నందున, మంత్రి నిరంజన్ రెడ్డిని సస్పెండ్ చేయాలని ఈనెల 24సోమవారం జిల్లాలోని 19 మండల కేంద్రాల్లో ఎంఆర్ఓ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం జరుగుతుందని, మంత్రి నిరంజన్ రెడ్డిని సస్పెండ్ చేసే వరకు బీజేపీ పోరాటం ఆగదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కె.మాధవరెడ్డి, ఎ.రామన్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇంచార్జీ పెద్దిరాజు, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు ఆగుపోగు కుమార్, అసెంబ్లీ కో కన్వీనర్ దాసరాజు ప్రవీణ్, వనపర్తి మండల అధ్యక్షులు కందిరీగ తాండా సర్పంచ్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు డా.ఎ.రాజవర్ధన్ రెడ్డి

## ప్రజాసంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వం..

### లక్ష్మీపల్లిలో 160 మందికి కళ్యాణలక్ష్మీ,షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆల



లక్ష్మీపల్లిలో చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల

**దేవరకద్ర ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలో గురువారం ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ,షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మండలానికి చెందిన దాదాపు160 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి 1,00,116 చొప్పున రూ.1కోటి 60లక్షల 18వేల 560 రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే ఆల పంపిణీ చేశారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందన్నారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే ఆలకు గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్ యాదవ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి, మాజీ అధ్యక్షుడు కుంగూరి శ్రీకాంత్‌యాదవ్, తహశీల్దార్ జ్యోతి, మార్కెట్ చైర్మెన్ విజయవెంకటేశ్, పీఏసీఎస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి, ఉమ్మిగారి వెంకటేశ్, మున్నూరుబాల్‌రాజ్, బీసు శ్రీనివాస్‌రెడ్డి, బైండ్లరాములు, భాస్కర్‌రెడ్డి, యంపీటీసీ తిరుపతయ్యలతో పాటు సర్పంచ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి వరి ధాన్యం కొనుగోలుపై అవగాహన సదస్సు

-నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** యాసంగి వరి ధాన్యం కొనుగోలుపై శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు రైతు పండించిన పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా జిల్లాలో చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లపై చర్చించనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం ఉదయం 9 గంటలకు ఊయ్యలవాడలోని సుఖజీవన్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని, ఈ అవగాహన సదస్సుకు ప్రాథమిక సహకార సంఘాల అధ్యక్షులు ఐకేపీ ప్రతినిధులు, మెప్మా, ఏఎంసీ, రైతు సమన్వయ సమితి ప్రతినిధులు, ధాన్యం రవాణా చేసే కాంట్రాక్టర్లు, మండల సమాఖ్య ప్రతినిధులు, తహసీల్దార్లు, వ్యవసాయ విస్తీర్ణాధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు ఈ సదస్సులో పాల్గొనాలని కోరారు. అవగాహన సదస్సులో ధాన్యం కొనుగోలు మార్గదర్శకాలతో పాటు ఆయా స్థాయిలో ఏమైనా సమస్యలు లోటు పాట్లు ఉంటే వాటిని పరిశీలించనున్నట్లు తెలిపారు.



మాట్లాడుతున్న జిల్లా
కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

## ప్రభుత్వ విధానాల వల్లే రాష్ట్రంలో మైనార్టీలకు భద్రత..!

### సొంత ఖర్చుతో పేద మైనార్టీలకు రంజాన్ తోఫా పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** రంజాన్ పర్వదినం సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 1500ల మంది పేద మైనార్టీ మహిళలకు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సొంత ఖర్చులతో రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఎమ్మెల్యే తనయుడు బండ్లసాయి, సాకేత్‌రెడ్డి చేతుల మీదుగా నిరుపేద మైనార్టీ సోదరులు సోదరీమణులకు తోఫాను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమంకోసం అనేకమైన కార్యక్రమాలు నిర్వహించింది. మైనార్టీలకు కూడా విద్యాపరంగా, ఆర్థికంగా అభివృద్ధి కావాలని సీఎం కెసిఆర్ అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యమిస్తూ అన్ని కుల, మతాలను గౌరవిస్తూ అన్ని పండగలకు ప్రజలకు కానుకను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. ప్రతి ఒక్కరు సోదరులు 30 రోజులు కఠినదీక్ష పూర్తిచేసి పవిత్రమైన రంజాన్ మాసం భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలను నిర్వహించి, రంజాన్ పండగ వేడుకలను వారి కుటుంబ సభ్యులతో కలిసి మెలిసి జరుపుకోవాలని, అల్లా ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు గద్వాల నియోజకవర్గం ప్రజలు అందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ల జీవించాలని మనస్ఫూర్తిగా అల్లాను కోరుకున్నానని అన్నారు. ప్రజలందరికి రంజాన్ పండగ ధుభాకాక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఎంపిపి ప్రతాప్‌గౌడ్, వైస్ ఛైర్మన్ బాబర్, కౌన్సిలర్ నరహరి, శ్రీనివాసులు, ఉమ్మడి జిల్లా కెటిఆర్ యువసేన ప్రధాన కార్యదర్శి కృష్ణకుమార్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోటేష్, ఖలీల్, నీలేశ్వర్‌రెడ్డి, బీచుపల్లి, సీసాల పాషా, భగీరథ వంశీ, కురుమన్న, రెహమాన్, ఫయాజ్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



ముస్లిం సోదరులకు
రంజాన్ తోఫా అందజేస్తున్న ఎమ్మెల్యే



ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందజేస్తున్న ఎమ్మెల్యే

## సమస్యల పరిష్కారంలో తహసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### - ధరణిలో పురోగతి ఉండాలి : కలెక్టర్ జి .రవినాయక్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 20,ప్రభాతవార్త :** తాసిల్దార్లు అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల సమస్యలను జాప్యం లేకుండా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జి రవినాయక్ ఆదేశించారు. ప్రతి గురువారం నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారుల సమీక్షలో భాగంగా కలెక్టర్ కార్యాలయం నుంచి వీసీ ద్వారా తాసిల్దార్లతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ముందుగా అక్రమంగా పట్టుకున్న ఇసుక జరిమానాలపై మాట్లాడుతూ సీజ్ చేసిన ఇసుకకు సంబంధించి పెనాల్టీలు ఎప్పటికప్పుడు కలెక్టరేట్లో డీడీలు చెల్లించాలన్నారు. ఓటరు జాబితా పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సైతం త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. సరిఫికెట్ జారి, ఈ ఆఫీస్ కు సంబంధించి సమీక్షించారు. వీసీలో అదనపు కలెక్టర్ సీతారామారావు, ఎల్‌డీఎం భాస్కర్, హౌసింగ్ ఈఈ భాస్కర్, ఏడీ కిషన్‌రావు, డీపీఓ మూర్తి పాల్గొన్నారు.




వీసీలో మాట్లాడుతున్న
మహబూబ్‌నగర్ కలెక్టర్ జి. రవినాయక్

## కరీంకు డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు..

**- సీఎన్ఆర్ ఫౌండేషన్ నుంచి స్కూటీ అందజేస్తాం**

**- దివ్యాంగుడిపై మీడియాలో వచ్చిన కథనాలకు స్పందించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 20,ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీలోని 1వ వార్డుకు చెందిన కరీం తన తల్లితో కలిసి వార్డులోనే రేకుల షెడ్డులో నివాసం ఉంటూ దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్న దివ్యాంగుడు కుటుంబ ఆర్థిక, జీవన స్థితి గతులపై వచ్చిన కథనానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి స్పందించారు. కరీంకు ఇప్పటికే డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అతి త్వరలోనే సీఎన్ఆర్ ఫౌండేషన్ నుంచి మూడు చక్రాల స్కూటీ అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీడియా ఎప్పుడు కూడా ప్రజాహితం కోసం పని చేయాలని, ఇలాంటి మంచి కథనాలు రాస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే సర్కార్ గత తొమ్మిదేండ్లలో అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ కథనాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

## ఆటో యూనియన్ అధ్యక్షుడికి సన్మానం



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 20,ప్రభాతవార్త :** జడ్చర్లలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆటో యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజుగాని అశోక్ ఆధ్వర్యంలో జడ్చర్ల నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ హాజీని సన్మానించారు. ఈ మేరకు మహబూబ్‌నగర్ ఎస్పీ నియోజకవర్గంలో షేక్ హాజీ చేసిన సేవలను గుర్తించి ఆయనకు సన్మానించి, నగదు ప్రోత్సాహం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా గురువారం క్యాంప్ కార్యాలయంలో సన్మానించినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ముడా డైరెక్టర్ శ్రీకాంత్, నర్సింగ్, శ్రీను, ఖాజా, మహేశ్, సతీం, ఇనాయత్, సంజయ్, రాజేశ్, చెన్నయ్య, రవి, సాయి పాల్గొన్నారు.

## రైతుభీమా చెక్కు అందజేసిన గట్టు ఎంపిపి



**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** గట్టు మండలం చాగదోన గ్రామానికి చెందిన మంగలి జయమ్మ గత నెలలో అనారోగ్యంతో మృతి చెందింది. ఆ రైతుకు కెసిఆర్ రైతు భీమా పాలసీ ఉండడంతో గురువారం వారి కుమారుడు ఎం. సుధాకర్‌కు ఐదు లక్షల భీమా చెక్కును చాగదోన గ్రామంలో ఎంపిపి స్వగృహంలో కుమారుడికి ప్రభుత్వం తరపున ఆర్థిక సాయాన్ని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గట్టు ఎంపిపి విజయ్‌కుమార్ చేతుల మీదుగా రైతుభీమా చెక్కును అందజేశారు. ఎంపిపి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారని సరైన నీటి వసతి లేక కరెంటు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారని, అప్పుల బాధతో రైతులు ఆత్మహత్యలు చేసుకునేవారని తెలిపారు. ఆపద స్థితిలో మమ్మలిన ఆదుకున్నందుకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే, ఎంపిపిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండి సుభాన్, గురన్న, గుడిసె మహేష్, భాస్కర్, సత్యన్న, జయరాజ్, నగేష్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ



**కెటిదొడ్డి,ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కెటిదొడ్డి మండల కేంద్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలు ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందువలన ప్రభుత్వం తరపున ఎండ తీవ్రత నుంచి వడదెబ్బ వలన కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలనే ఉద్దేశంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూలీలకు అందజేయడం జరిగింది. ఎండ, తీవ్ర వడగాలులు ఎక్కువగా ఉన్నందున కూలీలకు టెంట్లు, తాగటానికి మంచినీళ్లు లేనందున చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. కావున ఉపాధి హామీ పథకం క్రింద పనిచేసే కూలీలపై అధికారులు వెంటనే స్పందించి కూలీలకు టెంట్లు, మంచినీళ్ల ఏర్పాటు చేయాలని కూలీలు కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రంగన్న, ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు, పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలతోనే దేశంతోనే దేశం వెనకబాటు..



**అమరచింత,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** మూఢనమ్మకాలు సాంఘీక ఆర్థిక వివక్షతోనే దేశం వెనకబడిందని శాస్త్రీయ సమాజం కోసం కృషి చేద్దామని జిల్లా నాస్థికం సమాజం నేతలు పిలుపునిచ్చారు. గురువారం అమరచింత మండల కేంద్రం యూనియన్ బ్యాంక్ ఎదురుగా నాస్థిక సమాజం ఆధ్వర్యంలో అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ గోపి, సీపీఐ మండల కార్యదర్శి అబ్రహం పట్టణ కార్యదర్శి గోపి, సీపీఎం(ప్రజాపంధా) నాయకులు అంబలి కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. మూఢనమ్మకాలు, సామాజిక, ఆర్థిక వివక్ష కొనసాగుతున్నాయని, అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. అంటరానితనం, చేతబడి, బాణామతి, నిరక్షరాస్యత వంటివి సమాజంలో పాతుకుపోయాన్నారు. ప్రశ్నించకుండా దేనని నమ్మొద్దని అన్నారు. హేతు బుద్ధిని, తార్కి దృష్టిని పెంపొందించాలని అన్నారు. శాస్త్రీయ సమాజం నిర్మాణం అవసరమని అన్నారు. తొలగించేందుకు నాస్థిక సమాజం పోరాడుతుందని ప్రజల సహకారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్‌ప్రజాపంధా) నాయకులు అబ్రహం, భాస్కర్, కుతుబ్, జాకట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త పాటించాలి: ఎస్సై బాలరాజు



**ఉండవల్లి,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు తమ పిల్లలు జలాశయాల వద్దకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉండవల్లి మండల ప్రజలకు ఎస్సై బాలరాజు పేర్కొన్నారు. వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు మంజూరు చేయడంతో ఎంతో మంది పిల్లలు, యువకులు ఎండ తీవ్రత నుండి సేద తీరేందుకు ఈత నేర్చుకోవడానికి జలశయాల వద్దకు ఈతకు వెళ్లే అవకాశాలు అధికంగా ఉంటాయని, దాంట్లో భాగంగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుందని అన్నారు. ఈత సరదా విషాదం కాకుడదని ఎస్సై బాలరాజు పేర్కొన్నారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని, ఈత నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు జలశయాల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై కోరారు. ప్రజాప్రతినిధుల సహకారంతో పోలీసుశాఖ ఆధ్వర్యంలో జలశయాల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందనితెలిపారు. ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్లు ఎస్సై బాలరాజు వెల్లడించారు.

## ఈద్గా వద్ద అన్ని వసతులు కల్పించాలి..

**- వేసవిలో నమాజ్‌కు ఇబ్బందులు లేకుండా చూడాలి**

**- తాగునీటి వసతిని కల్పించాలి**

**- మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం**



**కల్వకుర్తి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని ఈద్గా వద్ద రంజాన్ సందర్భంగా నిర్వహించుకునే ఈద్ ఉల్ ఫితర్ నమాజ్ కోసం అన్ని ఏర్పాట్లు ఘనంగా చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. గురువారం మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్‌తో కలిసి ఈద్గా మైదానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మైదానం మొత్తం కప్పబడే విధంగా బెండాల్స్ ఏర్పాటు చేయాలని, వేసవి కావడంతో ఇబ్బందులు లేకుండా తాగునీటి వసతి కల్పించాలని సూచించారు. అంతకు ముందు ముస్లిం మైనార్టీ నాయకులు, ముస్లిం ప్రజా ప్రతినిధులు ఈద్గా వద్ద ఏర్పాటు చేయాల్సిన అంశాలను వారి దృష్టికి తీసుకొచ్చారు. వీరితో పాటు వైస్ చైర్మన్ షాహేద్, మైనార్టీ సోదరులు తాహేర్‌అలీ, సమీ, హసన్, ఏఈ శివకృష్ణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### దేశానికి కంటి వెలుగు పథకం ఆదర్శం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుర్రంగడ్డ గ్రామాలలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. రెండో విడత కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే రెండో విడత కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలు చేసుకున్న వృద్ధులన్య ఎమ్మెల్యే పర్యవేక్షించారు. ఎమ్మెల్యేను సర్పంచ్ శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ ఆలోచనతో తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా మొదటి విడత కంటి వెలుగు ఆగస్టు 15,2018 సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం జనవరి 18న సీఎం కెసిఆర్ చేతుల మీదుగా ప్రారంభమైనది. తెలంగాణ రాష్ట్రంలో అంధత్వానికి గురైన ప్రజల కంటి సమస్యలను తీర్చాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఏ కంటి సమస్య ఉన్నవారైనా నివారణ మార్గాలను, అత్యున్నత నాణ్యత కలిగిన వైద్యఖర్చు లేకుండా అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ప్రతి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కంటివైద్య శిబిరాలను ప్రారంభించడం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతాప్‌గౌడ్, సర్పంచ్ బాలకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్‌నాయుడు, నీలేశ్వర్‌రెడ్డి, బీచుపల్లి, జగన్‌రెడ్డి, శ్రీరాములు, శ్రీను, వైద్యులు, వైద్య సిబ్బంది, ఎఎన్ఎంలు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

# టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి..

### తెలంగాణ రాష్ట్రంలో టీఎస్‌పీఎస్‌సీ పేపర్లు అమ్ముకునే దుస్థితి ఏర్పడింది..

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** టీఎస్‌పీఎస్‌సీ బోర్డును రద్దు చేసి పూర్తిగా ప్రక్షాళన చేయాలని, టీఎస్‌పీఎస్‌సీ చైర్మెన్, సెక్రటరీ, బోర్డు మెంబర్స్‌ని అరెస్టు చేసి విచారణ చేయాలని ఈ ఘటనపై ఎస్ఐటీ చే కాకుండా సిట్టింగ్ జడ్జిచే విచారణ చేయాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కన్వీనర్ జగదీశ్ మాట్లాడుతూ నిరుద్యోగ యువకులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మాకు ఉద్యోగాలు వస్తాయి, మా బతుకులు బాగుపడతాయని కోటి ఆశలతో తెలంగాణ ఉద్యమం కొనసాగించి అక్రమ కేసులు భరించి, జైళ్లతో చెలిమి చేసి, ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో నేడు నియామక పరీక్షలు నిర్వహించాల్సి బాధ్యతగల టీఎస్‌పీఎస్‌సీ పేపర్లు అమ్ముకునే దౌర్భాగ్యమైన దుస్థితి ఏర్పడిందని, టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించిన అనేక పరీక్షల్లో పేపర్ లీకులు జరిగినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించకపోవడం నిరుద్యోగుల యొక్క దౌర్భాగ్యం అని అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు శాపంగా మారిందని అన్నారు. ఖాళీగా ఉన్న నియామకాలు భర్తీ చేయడంలో టీఎస్‌పీఎస్‌సీ విఫలమైందని, విద్యార్థుల పోరాటాల వల్ల 9ఏళ్ల తరువాత నోటిఫికేషన్‌లలో అనేక నోటిఫికేషన్లు కోర్టు మెట్లు ఎక్కాయని, నిర్వహించిన కొన్ని పరీక్షలకు కూడా లీకేజీ శాపం తగిలిందని అన్నారు. ఇప్పటిదాకా లీకేజీకి బాధ్యత వహిస్తూ బోర్డు చైర్మెన్, సెక్రటరీ, సభ్యులు రాజీనామా చేయకపోవడం సిగ్గుచేటని, రాజకీయాలపై స్పందించే ముఖ్యమంత్రి రూ.30లక్షల మంది నిరుద్యోగుల జీవితాలు బజారున పడిన స్పందించలేదంటే, బోర్డును రద్దు చేయలేదంటే దీని వెనకాల సీఎం కుటుంబ సభ్యులు, మంత్రులు, బీఆర్ఎస్ నాయకుల హస్తం ఉన్నట్లు స్పష్టమవుతుందని, దీనిపై ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలంటే సిట్ తో కాకుండా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు ఏబీవీపీ పోరాటం కొనసాగిస్తుందని తదనంతరం పర్యవసనాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సిన వస్తుందని హెచ్చరించారు. టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ సంఘటనపై జరిపిన సిట్ విచారణ నివేదికను బహిరంగపరచాలని, సీబీఐ చే విచారణ జరిపించాలని అన్నారు. లీకేజీ కుంభకోణంలో రాజకీయ జోక్యంపై ప్రభుత్వ పెద్దలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలని అన్నారు. టీఎస్‌పీఎస్‌సీ చైర్మెన్, కట్రరీలను తొలగించిన తరువాత టీఎస్‌పీఎస్‌సీ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి బాలకృష్ణ, జోనల్ ఇంచార్జీ కేదరనాథ్, చింటు, సాయి సురేష్, తదితరులు పాల్గొన్నారు.




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కన్వీనర్ జగదీశ్

# ఐకెపి, విఓఎల పోరాటం న్యాయబద్ధమైనది..

**మాజీ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జనుంపల్లి దుష్యంత్‌రెడ్డి**

**నవాబ్‌పేట,ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** ఐకెపి, విఓఎ సమస్యల పరిష్కారం కోసం 2023 ఏప్రిల్ 17 నుండి విఓఎలు నిరవధిక సమ్మె చేస్తున్నారు. గురువారం విఓఎలు చేస్తున్న నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలపడానికి నవాబ్‌పేట మండల కాంగ్రెస్ ఇంఛార్జి జనుంపల్లి దుష్యంత్‌రెడ్డి నిరవధిక దీక్ష స్థలాన్ని సందర్శించి వారి దీక్షకు సంఘీభావం తెలిపారు. సందర్భంగా విఓఎల డిమాండ్లను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విఓఎలను పట్టించు కోవడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే విఓఎల డిమాండ్లను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొల్లూరు ఎంపిటిసి తులసిరామ్ నాయక్, డా. మీనాక్షి, యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ గోవిందగారి శివకుమార్, జడ్చర్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ బంక అంజన్ యాదవ్, గోవర్ధన్‌గౌడ్, కొండాపూర్ శ్రీనివాసులు, రుద్రారం అశోక్, తిమ్మాయిపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మరికంటి రవి, శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమ్మె నిర్వహిస్తున్న విఓఎలు

# ఐకెపి వీఓ లకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది...

**కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆయూబ్‌ఖాన్..**

**అమరచింత,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** మహిళా సమాఖ్యలో పని చేస్తున్న ఐకెపి వీఓఏ లను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆయూబ్‌ఖాన్ అన్నారు. గురువారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనం ఎదురుగా ఐకెపి వీఓఏ ల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేససూనత సమ్మె నిర్వహిస్తున్నా ఐకెపీ వీఈఓ లకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఓఏ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం హామి ఇచ్చిన ఇప్పటి వరకు అమలు చేయడం లేదని ఆయన అన్నారు. చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న ఐకెపీ సిబ్బందికి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రూ.10లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. ఐకెపి సిబ్బందికి సెర్ప్ నుండి ఐడీ కార్డులు ఇవ్వాలని, గ్రామ సంఘం గ్రేడింగ్‌కు సంబంధం లేకుండా ప్రతినెల వ్యక్తిగత కాతాల్లో డబ్బులు వేయాలని, అర్హులైన వారికి ప్రభుత్వం గుర్తించాలని సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించేవరకు కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల, పట్టణ అధ్యక్షుడు కె.జి.మహిందర్ రెడ్డి, అరుణ్ కుమార్, పి.విష్ణు, సోషల్ మీడియా మక్తల్ నియోజకవర్గ అధ్యక్షుడు తౌఫిక్, ప్రకాశం, శ్యామ్, హనుమంతు నాయక్. ఐకెపి వీఓఏ లు పావని, రంగన్న, లక్ష్మన్న, చంద్రశేఖర్ లు పాల్గొన్నారు.



ఐకెపి వీఓఏ ల సమ్మెకు మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

# స్వర్ణాంధ్రప్రదేశ్ సృష్టికర్త చంద్రబాబు నాయుడు..

**సంక్షేమ పథకాలు అమలు చేసింది చంద్రబాబు నాయుడు.. ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు**

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గంలో నారా చంద్రబాబు నాయుడు 73వ పుట్టినరోజు సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి పట్టణ అధ్యక్షుడు నందిమల్ల అశోక్, వనపర్తి మాజీ జడ్పీటీసీ సభ్యులు ఏర్పుల వెంకటయ్య యాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు 9ఏండ్లు ముఖ్యమంత్రిగా, ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. ఆత్మవిశ్వాసంతో ప్రజలను ముందుకు నడిపించిన విజన్ ఉన్న నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత నాయకుడు ఏర్పుల రవి యాదవ్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సంయుక్త కార్యదర్శి మహ్మద్ దస్తగిరి, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందిమల్ల శారద, ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు టీడీపీ గౌస్, ఉమ్మడి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నందిమల్ల రమేష్, సీనియర్ నాయకులు ఆవుల శ్రీనివాసులు యాదవ్, ఏర్పుల చిన్నయ్య యాదవ్, ఎం.బాలు నాయుడు, మైనార్టీ నాయకులు మహ్మద్ వహీద్, మహ్మద్ ఖాదర్, డి.బాలరాజు, ఆటో యూనియన్ నాయకులు కొత్తగొల్ల శంకర్ యాదవ్, అనిల్ కుమార్, చింతకుంట దాసు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న టీడీపీ నాయకులు

# ముస్లింల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట..

**-ముస్లింలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం -మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం**

**కల్వకుర్తి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** ముస్లింల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పాటు పడుతుందని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిరుపేదల ముస్లింలకు రంజాన్ తోఫా కార్యక్రమంలో భాగంగా బాల్‌రాంనగర్ కార్యక్రమంలో రంజాన్ కిట్లను మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంచేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాదిగా ముస్లింలు పేదలుగానే మిగిలిపోయారని, కేవలం గత పాలకులు ఓట్ల కోసం తప్ప ముస్లింలను అభివృద్ధి చేద్దామనే ఆలోచనలు లేకుండా పాలించారని, పలు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని, ఇదంత గత పాలకుల నిర్లక్ష్యం వల్ల జరిగిందన్నారు. సమాజం విద్యా ద్వారానే బాగుపడుతుందన్న సంకల్పంతో ముస్లిం మైనార్టీల పేద పిల్లలను గురుకుల పాఠశాలల ద్వారా విద్యను అందించడం జరుగుతుందన్నారు. ముస్లింల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు, బీఆర్ఎస్ ప్రభుత్వానికి ముస్లింలు ఎల్లప్పుడు అండగా అండాలని పిలుపునిచ్చారు. అనంతరం నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫాలను అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్, బీఆర్ఎస్ మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఖాదర్, నాయకులు జహంగీర్, మసూద్, ఫయాజ్ తదితరులు ఉన్నారు.



రంజాన్ తోఫాను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

## వ్యక్తి అదృశ్యం..



**వీపనగండ్ల,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన కోట్ల బాలపీరు (65). కోట్ల బాలపీరు బుధవారం సాయంత్రం నుంచి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆచూకీ తెలిసినవారు 863978 8696, 77806755926, 9705247628 గల నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఖిల్లాలో ఘనంగా వీరభద్ర స్వామి పూజలు..

**ఖిల్లాఘణపురం,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని స్థానిక వీరభద్ర స్వామికి అమావాస్య ప్రత్యేక పూజలు గురువారం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కమ్మరిగోపి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు భక్తులు, గ్రామస్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. దాతలు అన్నదాన కార్యక్రమానికి 50కిలోల బియ్యం ఎస్సై శ్రీహరి అందజేశారు. మహాన్నదాన కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అలంపూర్ ఎమ్మెల్యే డా.వి.ఎం.అబ్రహం జన్మదిన వేడుకలు..



**ఉండవెల్లి,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అలంపూర్ ఎమ్మెల్యే డా.వి.ఎం. అబ్రహం జన్మదిన వేడుకలు డా.అజయ్ అన్న సేవాదళం ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకుల సమక్షంలో గురువారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 7మండలాల, 3 మున్సిపాలిటీ చైర్మెన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యే అబ్రహం కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలం, మున్సిపాలిటీ నుండి పెద్దఎత్తున ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అజయ్ అన్న సేవాదళం సభ్యులు పెద్దఎత్తున హాజరై ఎమ్మెల్యేకి గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల చైర్మెన్లు, డైరెక్టర్లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల సర్పంచులు, కోఆప్షన్‌మెంబర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాల దగ్గర హమాలీ చార్జీలు ప్రభుత్వమే భరించాలి..



**వనపర్తి టౌన్,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** వరి కొనుగోలు కేంద్రాల దగ్గర హమాలీ చార్జీలను ప్రభుత్వమే భరించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌ని, అదే విధంగా సివిల్ సప్లై డీఎం కొండల్ రావుని కలిసి వనపర్తి జిల్లాలో వరికొనుగోలు కేంద్రాలు తక్షణమే ఏర్పాటు చేసి రైతు దగ్గర నుంచి వడ్లు కొనాలని, కొనుగోలు కేంద్రాల దగ్గర మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని హమాలీ చార్జీ ప్రభుత్వమే భరించాలని, రైతులకు తాలు, తరుగుల పేరుతో తీయకుండా చూడాలని, వరి కొనుగోలు కేంద్రాల దగ్గర వడ్లు తడవకుండా టాట్పార్లు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని రైతుల దగ్గర కొన్న వడ్లకు సకాలంలో డబ్బులు చెల్లించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి ఉన్నారు.

## పాగుంట వెంకన్న దర్శనం చేసుకున్న మాజీ మార్కెట్ కమిటి చైర్మన్



**కెటిదొడ్డి,ఏప్రిల్20 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో అమావాస్య సందర్భంగా గురువారం శ్రీశ్రీ పాగుంట వెంకన్నస్వామి వారిని గద్వాల మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బండ్ల లక్ష్మిదేవి చంద్రశేఖర్‌రెడ్డి దర్శించుకున్నారు. వారిని ఆలయ సభ్యులు శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సభ్యులు శేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు మనబడి నిధులతో..

# చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## ●గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



స్కూల్లో జరుగుతున్న పనుల ఫొటోలు చూస్తున్న కలెక్టర్

**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** మన ఊరు మనబడి కార్యక్రమం కింద మంజూరైన నిధులతో పాఠశాలలో చేపట్టిన మేజర్, మైనర్ నిర్మాణ పనులు, ఈజీఎస్ పనులను పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశం హాలులో పంచాయతీరాజ్ ఎస్ఈ, డీఈలు, ఎఈల పల్లె దవాఖానాలు, అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు మన ఊరు, మనబడి కార్యక్రమం ద్వారా సూచించిన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద జిల్లాలో ఎంపికైన పాఠ శాలలో మరుగుదొడ్ల నిర్మాణ, అదనపు గదులు, డ్రింకింగ్ వాటర్, ఎలక్ట్రిసిటి పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ఎక్కడైతే పనులు పెండింగ్ ఉన్నాయో అక్కడ మేజర్, మైనర్ రిపేరు పను లు పూర్తి చేయాలని అన్నారు. అన్ని మండలాల వారిగా సమీక్షించారు. మండలాలలోని జడ్పీ హైస్కూల్లో, ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లు, అదనపు గదుల నిర్మాణం పనులు పూర్తి ప్రోగ్రెస్‌లోకి రావాలని జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో పనులు జరిగినవి అప్‌లోడ్ చేయాలన్నారు. నిర్మాణ పనులలో అలసత్వం వహించరాదని, స్కూల్ వారిగా పనులు పూర్తిచేసి ఆన్‌లైన్ రికార్డు నమోదు చేయాలన్నారు. ఇఇలు, డిఇలు పాఠశాలలో కంపౌండ్‌వాల్, మరుగుదొడ్లు, ఇతర సదుపాయాలపై వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని, ఇంకా మొదలు పెట్టని పనులను త్వరలో మొద లు పెట్టి సంబంధిత ఫొటోలు పంపించాలని, మొదలు పెట్టిన పనులు పూర్తి చేయాలని, జిలల్లాలో హెల్త్ సబ్ సెంటర్‌ల పనులు, మన ఊరు మనబడి కింద చేపట్టిన పనులు మే చివరి నాటికి పూర్తి చేయాలని, ఇంజనీరింగ్ అధి కారులను ఆదేశించారు. గ్రామాలలో చేపట్టిన బస్తీ దవాఖానాలు, (పిహెచ్‌సి)లు పాఠశాలల నిర్మాణ పనులు ఎంతవరకు వచ్చాయని డెమోద్వారా వాటికి సంబంధించిన ఫొటోలు, స్కూల్స్ కలర్‌కు సంబంధించిన ఫొటోలు చూశారు. అన్ని గ్రామాలలో పిహెచ్‌సి పనులు ముమ్మరం చేసి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పల్లె దవాఖానాల పనులు పూర్తిచేసి కలరింగ్ చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. ఈ సందర్భంగా పల్లె దవా ఖాన గురించి పెండింగ్‌లో ఉన్న పనులు, పూర్తి చేసిన పనులకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు నివేదికలు, సంబంధించిన ఫొటోలు పంపాలన్నారు. జిల్లాలో సబ్ సెంటర్లు పెండింగ్ ఉన్నవాటిని పూర్తి చేయాలన్నారు. సబ్ సెంటర్ వారిగా పూర్తి చేసిన లిస్టు,విజిట్ చేసిన ఫొటోలు పంపించాలన్నారు. హెల్త్ సబ్ సెంటర్లు మొదలు పెట్టిన వాటిని పూర్తి చేసి త్వరగా వాడుకలోనికి తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఎంపికైన పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా మొక్కలు నాటించాలని, పెయింటింగ్, పాత్ వే పనులు సర్పంచ్‌లతో మాట్లాడి త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, డిఇ రవిందర్, పిఆర్ ఇఇ ఆజనేయులు, అన్నిమండలాల డిఇలు, ఏఇలు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గుర్రంగడ్డ బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



గుర్రంగడ్డ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న దృశ్యం

**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** గద్వాల మండల పరిధిలోని గుర్రంగడ్డ గ్రామంలో పర్యటన అనంతరం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గుర్రంగడ్డ దగ్గర నిర్మాణం అవుతున్న గుర్రంగడ్డ బ్రిడ్జి నిర్మాణం పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నాలుగు సంవత్సరాల కిందట గద్వాల ప్రాంతానికి వచ్చిన సందర్భంగా గుర్రంగడ్డ గ్రామంలో నివసిస్తున్న ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే బ్రిడ్జి నిర్మాణానికి కెసిఆర్ తక్షణమే జీఓను విడుదల చేయడం జరిగింది. అదేవిధంగా టెండర్ ప్రక్రియ పూర్తికావడం జరిగింది. ఇప్పట వరకు పిల్లర్స్ వేయడం జరిగింది. సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వలన పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. దీనివలన ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుంది. కావున వెంటనే సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి కాంట్రాక్టర్‌తో త్వరగా వేగవంతంగా పనులను పూర్తి చేసి ప్రజల్లోకి బ్రిడ్జి అందూటులోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతాప్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్‌నాయుడు, నీలేశ్వర్‌రెడ్డి, బీచుపల్లి, జగన్‌రెడ్డి, శ్రీరాములు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ (ఈద్గాల వద్ద) ఏర్పాట్ల పరిశీలన



ఈద్గా వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ లక్ష్మి, కమిషనర్, కౌన్సిలర్లు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 20,ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాల వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మి, కమిషనర్ షేక్ మహమూద్, కౌన్సిలర్లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు చైర్‌పర్సన్ తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా టెంట్, తాగు నీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉమాదేవి,శ్రీశైలమ్మ,కోట్ల ప్రశాంత్‌రెడ్డి, నందకిషోర్ గౌడ్, ఈద్గా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మహ్మద్ ఇంతియాజ్,మహ్మద్ అజార్,ఎండీ మోయునుద్దీన్,యాహియా,అబ్దుల్లా, నాయకులు శ్యాం, కావలి నర్సింహులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న దృశ్యం

**నవాబ్‌పేట,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కనెమోని నరసింహులు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ జిల్లా అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్‌రెడ్డి గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఆత్మీయ సమ్మేళనం సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఆల



**మూసాపేట,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** మూసాపేట మండల పరిధిలోని జనంపేట విభ సీడ్స్ దగ్గర ఈనెల 23న మూసపేట మండలం కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళన సభను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గురువారం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మూసపేట జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, అడ్డాకల్ జడ్పీటిసి రాజశేఖర్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, మండల నాయకులు పాల్గొన్నారు.

## 57ఏళ్ల అపూర్వ కలయిక..



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న బాల్యమిత్రులు

**ఖిల్లాఘణపురం,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు 1960-70 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని 57ఏళ్ల తరువాత వారు అభ్యసించిన పాఠశాలలో కలుసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. వారిలో కొందరు రాజకీయ నాయకులు అయ్యారు. మరి కొందరు ప్రభుత్వఉద్యోగాల్లో, వ్యాపారాల్లో ఉన్నార.వారు వారీ యోగక్షేమాలు ఒకరితో ఒకరు పంచుకుంటూ జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. మనవళ్లు, మనవరాళ్లు ఉన్న సమయం కేటాయించుకొని ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కొండారెడ్డి, రాంగోపాల్, వీరి గురువుతో పాటు శేషయ్య చారి, మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు నారాయణ గౌడ్, వెంకటంపల్లి మధుసూధన్ గౌడ్, క్యామ వెంకటయ్య, మాజీఎంపీపీ రాంచంద్రయ్యగౌడ్,జడ్పీటీసీ సామ్యానాయక్, పాల్గొన్నారు.

## అన్నదానానికై విరాళం అందజేత



**కెటిదొడ్డి,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో అమావాస్య సందర్భంగా కొండపై వెలసిన శ్రీశ్రీ పాగుంట లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం అన్నదానం కార్యక్రమానికి దాత వెంకటాపురం గ్రామానికి హేమలతమ్మ భర్త యుగంధర్‌రెడ్డి గురువారం దేవాలయంలో వారి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ సభ్యులకు ఒక్క లక్ష నూట పదహారు రూపాయల విరాళం అందజేశారు. ఈసందర్భంగా ఆలయ సిబ్బంది వారిని సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయపెద్దలు శేషిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, పద్మారెడ్డి పాల్గొన్నారు.

## కొత్త్ర వార్డు సభ్యుడికి పరామర్శ



బాధితుడిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేస్తున్న గోలి శ్రీనివాస్‌రెడ్డి

**వెల్దండ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన వార్డు సభ్యులు పొనుగోటి విష్ణువర్ధన్‌రావు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. జర్నలిస్టు నాగరాజుగౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు బాధితుడు విష్ణువర్ధన్‌రావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోళి శ్రీనివాస్‌రెడ్డి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తానని, వెంటనే విష్ణువర్ధన్‌రావును ఆసుపత్రిలో చేరాలని సూచించారు. పరామర్శించిన వారిలో సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్, సర్పంచ్ శ్రీనివాసులు,నాయకులు రూపంవెంకట్‌రెడ్డి,ప్రవీణ్, సుమన్‌నాయక్, విజయ్‌కుమార్, అర్జున్,శ్రీనివాస్‌గౌడ్, మల్లయ్య, బాల్‌రాం, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## భజనపరులకు ప్రశంస పత్రాలు అందజేత



**వెల్దండ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర భక్తి, భజన, సంకీర్తన ప్రజాపరిషత్ ఆధ్వర్యంలో శ్రీశైలం పుణ్యక్షేత్రంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి భజన పోటీల్లో వెల్దండ గ్రామానికి చెందిన వీరబ్రహ్మేంద్రస్వామి భజన మండలి సభ్యులు పాల్గొని భజన సంకీర్తనలు పాడి ప్రతిభ కనబరిచినందుకు భజన మండలి సభ్యులకు భక్తి భజన సంకీర్తన ప్రచార పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు జీవీఎం.శివప్రసాద్, అధ్యక్షులు డబికార్, ప్రధాన కార్యదర్శి జయశ్రీ సుధారాణి చేతుల మీదుగా భజన పరులకు ప్రశంస పత్రాలను అందించి సన్మానించారు. కార్యక్రమంలో భజనపరులు రామాచారి, బాలయ్య, వీరారెడ్డి,కిషన్‌రావు,అంజయ్య, కృష్ణయ్య,వెంకట్‌నారాయణ, ముత్యాలు, జగతరెడ్డి,సత్యనారాయణ,మిర్యాల పద్మ,కమల, బాలమ్మ, అనురాధలు ఉన్నారు.

## యువజన కాంగ్రెస్ ర్యాలీని ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షులు



యూత్ కాంగ్రెస్ ర్యాలీని ప్రారంభిస్తున్న దృశ్యం

**వెల్దండ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి నియోజకవర్గ వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీని గురువారం వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ యువజన కాంగ్రెస్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మోతిలాల్ మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు, నిరుద్యోగులకు ఉద్యోగ, నిరుద్యోగ భృతి అంశాలను తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి చంద్రకాంత్‌రెడ్డి, శేఖర్, పార్టీ ఉపాధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్, పుల్లయ్య, శ్రీనివాస్‌యాదవ్, కొండలు యాదవ్, భరత్‌గౌడ్, తిరుపతిరెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.

## మహిళా సంఘాల బుక్ కీపర్‌లకు శిక్షణ

**కోయిల్‌కొండ,ఏప్రిల్20 ప్రభాతవార్త:** మండల మహిళా సమాఖ్యలో విధులు నిర్వహిస్తున్న బుక్ కీపర్‌లకు గురువారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.లోకోస్ యాప్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఈ పథకాన్ని మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. మహిళా సంఘాల సభ్యురాలు ఆధార్ కార్డు, పాన్‌కార్డు తదితర వాటిని లోకోస్ యాప్‌లో పొందు పరిచేందుకు బుక్ కీపర్లకు శిక్షణా కార్యక్రమం పూర్తయిన బుక్ కీపర్లకు మహిళా సంఘాల సభ్యురాళ్ల వివరాలను లోకోస్ యాప్‌లో పొందుపర్చాలని సూచించారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తిరుపతమ్మ, కార్యదర్శి పద్మమ్మ, డిఎంజి రాములు, ఐకెపి సిసిలు మల్లేష్, కేశవులు, నరేష్‌కుమార్, బద్రునాయక్, అకౌంటెంట్ కవిత, విఓఎలు గోపమ్మ, వెంకట్రాములు, రాములు, నరసింహారెడ్డి, రాధిక తదితరులు పాల్గొన్నారు.



బుక్ కీపర్‌లకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

# తెలంగాణలో విద్యాభివృద్ధికి పెద్దపీట

## - దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



ఎమ్మెల్యే ఆలకు జయశంకర్ సార్ చిత్రపటాన్ని అందజేస్తున్న ఉపాధ్యాయులు

**దేవరకద్ర, ఏప్రిల్20 ప్రభాతవార్త:** తెలంగాణలో విద్యాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి గ్రామ పర్యటనలో భాగంగా గురువారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక,ఉన్నత పాఠశాలలను ఎమ్మెల్యే ఆల సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు- మన బడి పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందన్నారు.ఈ పథకంలో ప్రభుత్వ పాఠశాలలకు అన్ని హంగులతో భవనాలను నిర్మించడమే గాకుండా అన్ని విధాల మౌలికవసతులు కల్పిస్తూ కార్పొరేట్ స్థాయిలోతీర్చిదిద్దుతుందన్నారు.లక్ష్మీపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు మన ఊరు-మన బడి పథకం వర్తించేలా చేయాలని సర్పంచ్ కృష్ణారెడ్డి, ఎస్‌యంసీ చైర్మెన్‌లు ఎమ్మెల్యే ఆలకువినతి పత్రాన్ని అందజేశారు.ఎమ్మెల్యే స్పందిస్తూ వచ్చే విడుతలో గ్రామంలోని పాఠశాలలను ఆ పథకం వర్తించేలా కృషి చేస్తామని స్పష్టమైన హామి ఇచ్చారు. **ఎమ్మెల్యే ఆలకు జయశంకర్ చిత్రపటాన్ని అందజేసిన ఉపాధ్యాయులు..** లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎమ్మె ల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికు గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటే శ్వర్లు, ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్,బాసిద్,కల్పన, రజి యాబేగం, అంజనేయులులతో కూడిన ఉపాధ్యాయబృందం శాలువాతో సత్కరించి తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్ర పటాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కెంగూరి రమాశ్రీకాంత్ యాదవ్,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి, మాజీ అధ్యక్షుడు కుంగూరి శ్రీకాంత్‌యాదవ్,మార్కెట్ చైర్మెన్ విజయ వెంకటేశ్,పీఎసిఎస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి,సర్పంచ్ కృష్ణారెడ్డి,ఎస్‌యంసీ చైర్మెన్‌లు చిన్నకాశన్న, ఊషన్న,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు డు సల్వాచారి, పీఆర్‌టీయూ టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అశ్విని చంద్రశేఖర్,నాయకులు ఉమ్మిగారి వెంకటేశ్,మున్నూరు బాల్ రాజ్,బీసు శ్రీనివాస్‌రెడ్డి, నాగేశ్‌గౌడ్, మొసలి అమరేందర్‌రెడ్డి, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ వర్గపోరుతో అలంపూర్ అభివృద్ధి ఆగం!

▶▶అలంపూర్‌లో హద్దు మీరిన కమీషన్ల బీఆర్ఎస్ పాలన.. ▶▶మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్



ఉత్సాహంతో బ్యాండు వాయిస్తున్న కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

**మానవపాడు,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** మండలంలో కొనసాగుతున్న హాత్‌సే హాత్ జోడో యాత్రలో భాగంగా గురువారం ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, బూడిదపాడు, కొర్విపాడు ప్రజలతో మమేకమై చేయి చేయి కలుపుతూ ప్రతి గడపను తట్టుతు అడుగు ముందు కేస్తున్నారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ ప్రతి గడపను తట్టుతు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారాన్ని దక్కించుకొని ప్రజల సంక్షేమాన్ని తుంగలో తొక్కారని బీఆర్ఎస్ పై ఆయన విరుచుకుపడ్డారు. 3ఎకరాల భూమి ఇస్తామని, డబుల్ బెడ్ రూం ఇల్లు ఇస్తామని, రైతు రుణమాఫీ చేస్తామని మోసం చేశారని అన్నారు. ఇకపై మోసపోవద్దని ఇందిరమ్మ కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని తెలిపి ప్రతి సంక్షేమాన్ని పథకాన్ని కాంగ్రెస్ నిర్విర్తిస్తుందని తెలిపారు. ప్రతి వారి సమస్యలను తెలుసుకుంటూ వారి కష్టాలకు భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో రాబోయేది రైతు రాజ్యామని, ఉత్సాహం నింపారు. బానిసలుగా బతుకుతున్న అలంపూర్ ప్రజల బ్రతుకులు మారే రోజులు వచ్చాయని, వచ్చేది కాంగ్రెస్ రాజ్యమేనని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పాలనతో అలంపూర్ లో అన్ని వర్గాల ప్రజలు కష్టాల్లో ఉన్నారని, ప్రభుత్వ నిర్లక్ష్యంతో సంక్షేమ పథకాలు అమలు కాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనతో విసుకు చెందిన ప్రజల కష్టాలను తెలుసుకుంటూ యాత్రలో మందుకు సాగుతుండగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

# అత్యాచారయత్నానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలి

-ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి బాధితురాలికి న్యాయం చేయాలి -నాగర్‌కర్నూల్ జిల్లా దివ్యాంగుల ఐక్య వేదిక డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న దివ్యాంగులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** పుట్ట, మూగ చెవిటి మైనర్ దివ్యాంగ బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన ముగ్గురు దుండగులను కఠినంగా శిక్షించాలని నాగర్‌కర్నూల్ జిల్లా దివ్యాంగుల ఐక్య వేధిక డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలంలోని ఓ గ్రామానికి చెందిన కుటుంబం జీవనోపాధి కోసం జిల్లా కేంద్రంలోని ఓ అద్దె ఇంట్లో ఉంటూ కూలి పనిచేసుకొని జీవిస్తున్నారని, వీరి కుమార్తె పుట్టమూగ, చెవిటి అయిన మైనర్ దివ్యాంగురాలు బుధవారం తెల్లవారుజామున 2గంటల ప్రాంతంలో బాత్‌రూం కోసం బయటకు వచ్చిన సందర్భంలో ముగ్గురు దుండగులు ఆమెను కిడ్నాప్ చేసి అత్యాచారయత్నానికి పాల్పడ్డారని, వీరికి ఓ మహిళా సహాయ సహకారాలు అందించినట్లు తెలిసిందని, మైనర్ బాలిక ముగ్గురు దుండగుల తీరులను మూగ సైగల ద్వారా తల్లిదండ్రులకు, పోలీసులకు వివరించినట్లు తెలిపారు. సంఘటనపై పోలీసులు సమగ్రమైన విచారణ జరిపించి బాధితురాలికి న్యాయం చేయాలన్నారు. దుండగులపై ఫోక్స్, నిర్భయ, కిడ్నాప్ దివ్యాంగుల చట్టం 2016 పకారంగా కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. బాధితురాలికి న్యాయం జరగకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా దివ్యాంగుల ఐక్యవేధిక సభ్యులు రాజశేఖర్, బాలేశ్వర్, నిరంజన్, శ్రీనివాసులు, బాలేశ్వర్, భీంసాగర్, రాజేందర్, బాలపీరు, అంజి, రాము తదితరులు ఉన్నారు.

# 10వ తరగతి మూల్యాంకనం విజయవంతం

## - నాగర్‌కర్నూల్ డీఈఓ గోవిందరాజులు



మూల్యాంకన ప్రక్రియను పరిశీలిస్తున్న డీఈఓ గోవిందరాజులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** స్థానిక లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 13వ తేదీన ప్రారంభమైన పదో తరగతి పరీక్ష జవాబు పత్రాల మూల్యంకనం గురువారంతో ముగిసిందని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు తెలిపారు.వివిధ జిల్లాల నుంచి 1,31,759 జవాబు పత్రాల తెలుగు, ఇంగ్లీష్ మీడియాలకు సంబంధించిన 7 సబ్జెక్టులు, ఒకేషనల్ సబ్జెక్టుల ప్రశ్న పత్రాలు వచ్చాయన్నారు. ఈ మూల్యంకన ప్రక్రియలో నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాకు సంబం ధించిన 7 సబ్జెక్టుల ఉపాధ్యాయులు, 67 మంది చీఫ్ ఎగ్జామినర్లు, 418 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లు, 135 మంది స్పెషల్ అసిస్టెంట్లు, ఏడు గురు ఏసీఓలు పాల్గొన్నారన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో మొదటిసారి నిర్వహించిన మూల్యంకనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిసిందని డీఈఓ తెలిపారు. రాష్ట్ర ఉన్నతాధికా రుల ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచనలతో మూల్యంకనం ప్రక్రియను అధికారులు, ఉపాధ్యాయుల సమిష్టి కృషితో విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటి క్యాంప్ అధికారి కుర్మయ్య, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల పరీక్షల విభాగాల అసిస్టెంట్ కమిషనర్లు రాజశేఖర్‌రావు, మధుకర్, సత్యనారాయణరెడ్డి, నాగేందర్, నాగరాజ్, కృష్ణారెడ్డి, వెంకటేశ్వరశెట్టి, ప్రసాద్‌గౌడ్, వెంకట్, సునీల్, సాయి, కృష్ణ, విశ్వనాథ్, వెంకటయ్య, శ్రీకాంత్, ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, మండల విద్యాధికారులు తదితరులు ఉన్నారు.

## అలంపూర్ ఎమ్మెల్యే డా.వి.ఎం అబ్రహాం జన్మదిన వేడుకలు



**అలంపూర్,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం డా.వి.ఎం అబ్రహాం జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు డా. అజయ్ అన్న సేవాదళం ఆధ్వర్యంలో అలంపూర్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సమక్షంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి 7మండలాల, 3మున్సిపాలిటీలోని కేంద్రాల్లో ఛైర్మన్‌లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,కౌన్సిలర్లు జన్మదిన వేడుకలను కేక్ కట్‌చూసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల మున్సిపాలిటీ నుండి పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అజయ్ అన్నసేవా దళం సభ్యులు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యే గజమాలతో సత్కరించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, డైరెక్టర్లు,జడ్పీటిసిలు, ఎంపిపిలు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కో ఆప్షన్ మెంబర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, అజయ్ సేవాదళం సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి నిరంజన్‌రెడ్డిపై దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ చేసిన ఆరోపణలు అవాస్తవం

**ఇటిక్యాల,ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డిపై దుబ్బాక బిజెపి ఎమ్మెల్యే రఘునందన్ చేసిన ఆరోపణలు అవాస్తవమని వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని మంత్రి నిరంజన్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు చేశారని ఇందుకు మంత్రి నిరంజన్‌రెడ్డికి దుబ్బాక బిజెపి ఎమ్మెల్యే రఘునందన్ క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. రెండు రోజుల క్రితంఆయన మీడియా సమావేశంలో మంత్రి నిరంజన్‌రెడ్డిపై భూకబ్జా చేశారంటూ లేనిపోని అసత్య ఆరోపణలు చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని ఇటిక్యాల ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి, జడ్పీటిసి హనుమంత్‌రెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ రంగారెడ్డి,షేక్‌పల్లి సర్పంచ్ రవిందర్‌రెడ్డిలు ఖండించారు. గురువారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో శ్రీధర్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఒకాలాత్ పుచ్చుకున్న దుబ్బాక బిజెపి ఎమ్మెల్యే రఘునందన్ మతి భ్రమించి మాట్లాడడం హాస్యాస్పదమని ఇలాంటి మాటలు మాట్లాడితే రాష్ట్ర ప్రజలు ఊరుకోరని వారు రఘునందన్‌ను హెచ్చరించారు. వనపర్తికి చెందిన మంత్రి నిరంజన్‌రెడ్డి పూర్వం నుండి వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని వ్యవసాయ భూమి అంటే వారికి మక్కువ అని ఆయనకున్న ప్రతి గుంట భూమి అధికారికంగా రికార్డుల ప్రకారం ఉందని దానిని తప్పుదోవ పట్టించేందుకు ఆధారాలు లేని అసత్య ఆరోపణలు చేయడం భాజపా నాయకులకు తగునా అని వారు ప్రశ్నించారు. ఈ ప్రాంత అభివృద్ధికి మంత్రి చేసిన కృషి చరిత్రలో నిలవబోతుందని వివరించారు. మంత్రి నిరంజన్‌రెడ్డిపై దుబ్బాక బిజెపి ఎమ్మెల్యే రఘునందన్ చేసిన అసత్య ఆరోపణల వ్యాఖ్యలపై మానవపాడు మండల చండూర్ భూములను స్వేచ్ఛగా సర్వే చేసుకోవచ్చని దానికి కావాల్సిన ఏర్పాట్లు ఈప్రాంత బిఆర్ఎస్ పార్టీ నాయకులు చూసుకుంటారని వారికి హితబోధ చేశారు. బిజెపి ఎమ్మెల్యే రఘునందన్ ఇప్పటికైనా వాస్తవాలు చూసి మంత్రి నిరంజన్‌రెడ్డికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. షేక్‌పల్లి సర్పంచ్ రవిందర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, కోటిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాగన్న, పెద్దలక్ష్మన్న, రాముడు, వీరబాబు,నరసింహారెడ్డి, తిమ్మారెడ్డి, అశోక్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రెండో విడత కంటి వెలుగును ప్రారంభించిన మున్సిపల్ ఛైర్‌పర్సన్

**అలంపూర్,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు 2వ విడత కార్యక్రమాన్ని అలంపూర్ పట్టణంలోని 2వ వార్డుకు సంబంధించిన ఎంపిపి ఎస్ హరిజనవాడ పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణంలోని వివిధ వార్డులలో గల ప్రజలు కంటివెలుగు కేంద్రానికి వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు.కంటి పరీక్షలు చేయించుకున్న వారికి వారి దృష్టిలో కళ్లద్దాలు ఉచితంగా,కంటి చికిత్సకు అవసరమైన వారికి మహబూబ్‌నగర్ ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నారు. ఇప్పటివరకు పట్టణంలోని 8 వార్డులలో కంటి వెలుగు 2వ విడత కార్యక్రమం పూర్తి అయింది. ఇంక 2,3 వార్డులలో జరగాలన్నారు. సంతోష్‌నగర్, అంబేద్కర్ కాలనీ ప్రజలు కంటి పరీక్షలు చేయించుకోగలరని విజ్ఞప్తి చేస్తున్నానని ఛైర్‌పర్సన్ తెలిపారు. ప్రజలను మోటివేట్ చేసి కంటి పరీక్షలు చేయించుకునేలా వైద్య సిబ్బంది,ఆశ వర్కర్లు, కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. ప్రజలను మోటివేట్ చేసి కంటి పరీక్షలు చేయించుకునేలా వైద్యసిబ్బంది,ఆశ వర్కర్లు కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. అదేవిధంగా అలంపూర్ పట్టణంలో 2వ విడత 32 రోజు లలో 4677 మందికి కంటి పరీక్షలు చేశామని, 473 మంది కాటరాక్ట్‌కు రెఫర్ చేశామని, 801 మందికి రీడింగ్ గ్లాసెస్ ఇచ్చామని, కంటి వెలుగు ప్రోగ్రాం ఆఫీసర్ డా. హేమ మానస తెలిపారు.కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ మనోరమ వెంకటేష్, డా.హేమ మానస, కౌన్సిలర్ లక్ష్మీదేవమ్మ, మద్దిలేటి సూపర్‌వైజర్ అక్కమ్మ, డిఈఓ సులోచన, హెచ్ఎ బాలేశ్వరయ్య, ఎ. హరిబాబు,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## జియో 5జీ సేవలు ప్రారంభం



**వనపర్తి టౌన్,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని రియలన్స్ కంపెనీ వారి జియో నెట్వర్క్ తమ 5జీ నెట్వర్క్ సేవలను వనపర్తిలో అధికారికంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ లుహాజంయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత వేగవంతమైన డేటా సర్వీస్‌ల అందించే 5జీ నెట్వర్క్ వనపర్తిలో లాంచ్ అవ్వడం ఎంతో శుభదాయకమని, నేడు ఇంటర్నెట్ అనేది ప్రతి ఒక్కరికి నిత్యవసర వస్తువుగా అవసరం అవుతుంది కాబటి ఇలాంటి సేవలు ఇంకా అందరికి అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా మేనేజర్ ఎండి బాసిత్, అసిస్టెంట్ మేనేజర్ క్రాంతి కుమార్, డిస్టిబ్యూటర్ గోవిందు గుప్తలు పాల్గొన్నారు.

## 25న ఆర్టీజన్ల సమ్మె

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ పిలుపు మేరకు తెలంగాణలోని అన్ని జిల్లాల వ్యాప్తంగా ఈనెల 25న అన్ని డివిజన్ ఆఫీస్‌ల ముందు టీవీఇయు-హెచ్82 ఆధ్వర్యంలో తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కొసం సమ్మెకు పిలుపునిచ్చారు. కావున ఈ సమ్మె కార్యక్రమం గురించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువచ్చిఆర్టీజన్ల న్యాయమైనడిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు.

## సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం



**అడ్డాకుల,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** మండల పరిధిలోని శాఖాపూర్ వాగుపై రెండు చెక్ డ్యాంలు నిర్మించేందుకు నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ శాఖాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిల చిత్రపటానికి పాలాబిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు మద్దూరి జితేందర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు టి.శ్రీనివాస్ రెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షుడు బి.తిరుపతి రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గోద జయన్న గౌడ్, మండలకో ఆప్షన్ సభ్యులు ఖాజా గోరి, కందూరు శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ఛైర్మెన్ రమేష్ గౌడ్, అడ్డాకుల గ్రామ రైతు బంధు సమితి అధ్యక్షుడుబొద్దు రమేష్,శ్రీనివాస్ యాదవ్, బాస్కర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలపై దృష్టి సారించాలి

**● సర్వసభ్య సమావేశంలో బైఠాయించిన సర్పంచులు**



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి

**పాన్‌గల్,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** వేసవిలో త్రాగునీటి ఎద్దడని నివారించేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మెన్ లోక్‌నాథ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలను ప్రజాప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు. గ్రామ స్థాయిలో నిధులు లేకఇబ్బందులు పడుతున్నామని పలువురు ఎంపీటీసీ తెలిపారు. సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు సింగిరెడ్డి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల సర్పంచులు సమావేశానికి హాజరు కాకుండా బయటే ఉండి నిరసన తెలిపారు. అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని అన్నారు. ప్రజా,రైతు సంక్షేమం కోసమే ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని, ఎంపీపీ అన్నారు. పాన్‌గల్ నుండి కదిరెపాడు వరకు డబుల్ రోడ్డుగా మారిన, ఆర్ అండ్ బీ రోడ్డుగా మార్చాలని, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, శాగాపూర్ పాఠశాల ముందు ఉన్న వాగుపై బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా చేపట్టాలని ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షుడు శాగాపూర్ ఎంపీటీసీ సుబ్బయ్య యాదవ్ సమావేశం దృష్టికి తీసుకువచ్చి వినతిపత్రం సమర్పించారు. సమావేశంలోడీసీసీబీ డైరెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కవిత,ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి, ఇంచార్జీ చక్రపాణి, పంచాయితీ రాజ్ డీఈ చెన్నయ్య, ఏఈలు సత్తయ్య, చందన్ కుమార్‌రెడ్డి, లక్ష్మీ కుమార్, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, డా.హరినాథ్‌రెడ్డి,శ్యామ్, ఎంపీటీసీలు,వివిధ శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం అంజేస్తున్న సుబ్బయ్య యాదవ్

## ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం చేయాలి

**● నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శిస్తున్న కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం రోజున మధ్యాహ్నం జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. రిజిస్ట్రేషన్ వివరాలు, ప్రక్రియ, తదితర విషయాలను సబ్ రిజిస్ట్రార్‌ను అడిగి తెలుసుకున్నారు.కార్యాలయంలోని రికార్డు గదులను,స్టాంప్‌ల నిల్వ వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆస్తుల విక్రయాల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన లింక్ పత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని, ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా నిర్వహించాలని అన్నారు. ఆస్తులు కొనుగోలు,అమ్మకం దారులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని,వారికి ఇబ్బందులు రాకుండా రిజిస్ట్రేషన్‌లను తగు జాగ్రత్తలతో నిర్వహించాలని అన్నారు. తనిఖీ సమయంలో రాంజీ భూక్య, రిజిస్టర్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మరికల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**కేసుల దర్యాప్తు వేగవంతం చేసి నిందితులకు శిక్షపడే విధంగా కృషి చేయాలి : నారాయణపేట ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు**



పోలీస్ సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** జిల్లాలోని మరికల్ పోలీస్ స్టేషన్‌ను గురువారం జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. ఎస్పీ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై హరిప్రసాద్‌రెడ్డిని పెండింగ్‌లో ఉన్న ఫైల్స్ గురించి అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. కేసుల దర్యాప్తు వేగవంతం చేసి నిందితులకు శిక్షపడే విధంగా కృషి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత పాటించాలని పోలీస్ స్టేషన్ చుట్టు ప్రహరీగోడ నిర్మించాలని సూచించారు. వివిధ కేసులలో పెండింగ్‌లో ఉన్న పాత వాహనాలను ప్రభుత్వ జిఓ ప్రకారం వేలం వేయాలని సూచించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల దృష్టిలో పెట్టుకుని పోలీసులు ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజలతో మమేకమవుతూవారి సమస్యలు తెలుసుకుని ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ఉండాలని వారి ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం అందించాలని ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందని భరోసా, భద్రత కల్పించాలని ఎస్పీ తెలిపారు. పోలీస్ స్టేషన్ లాకప్‌లో అనవసరంగా ఎవర్ని పెట్టరాదని తన దృష్టికి రాకుండా లాకప్ లో ఉంటే సంబంధిత అధికారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ గురించి కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత అదికారుల సమన్వయంతో కలిసి జిల్లాలోని వాహనాలకు, రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశంలో, స్పీడ్ బ్రేకర్ల దగ్గర, రోడ్డు మలుపుల దగ్గర రేడియం స్టిక్కర్స్‌ను త్వరలో వేయించడం జరుగుతుందని రేడియం స్టిక్కర్లు ఉండడం వల్ల అర్ధరాత్రి ఎక్కడైనా వాహనాలు ఆగిపోయిన వాటిని మిగతా వాహనదారులు వెంటనే గుర్తించడానికి అవకాశం ఉంటుందని వీటివల్ల కొంత రోడ్డు ప్రమదాలు జరగకుండా ఉంటాయని అన్నారు. మహిళా నేరాలను అరికట్టడానికి షీటీమ్ పోలీసులతో నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, ఎస్సై ప్రసాద్‌రెడ్డి, పోలీస్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

## రఘునందన్ రావు అసత్య ప్రచారాలు మానుకో..

**● గిరిజన తండాలకు రోడ్లు వేస్తే మంత్రి సొంతానికి వేసుకున్నట్లు చిత్రీకరిస్తావా..?**
**● అబద్ధమని తేలితే రాజీనామాకు సిద్ధమా?**
**● విలేకరుల సమావేశంలో గిరిజన సంఘం నేతలు**



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కృష్ణ నాయక్, గిరిజన సంఘం నేతలు

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పై చేస్తున్న అవినీతి ఆరోపణలు మానుకోవాలని, గిరిజన తాండాలకు రోడ్లు వేస్తే మంత్రి ఫాంహౌజ్ కోసం రోడ్లు వేసుకున్నట్లు చిత్రీకరించి అసత్య ప్రచారం చేస్తావా అంటూ గిరిజన సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం జల్లాఘనపురం మండల కేంద్రంలో ఎంపీపీ కృష్ణ నాయక్, జడ్పీటీసీ సామ్యా నాయక్‌లు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మోజర్ల రోడ్డుపై రఘునందన్‌రావు వచ్చి అబద్దాలు మాట్లాడారని, ఎస్టీఏజీఎఫ్ కింద రూ.3.56కోట్ల బీటీ రోడ్డు మంజూరు కాగా గట్లఖానాపురం పరిధిలోని తాండాలైన గొర్మిల్లకుంట తాండ, ఒన్య తాండ, స్కూల్ తాండ, అడ్డాకుల మండలం తిమ్మాయిపల్లి తాండాల ప్రజలు, వెల్టూరు, మోజర్ల రహదారి నిర్మాణం చేపడితే పెద్దమందడి మండల కేంద్రానికి వెళ్లేందుకు దూరం తగ్గుతుందన్న ఉద్దేశంతో మంత్రి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారని పాత రహదారి ప్రకారం సోలీపూర్, వీరాయిపల్లి, చీకురుచెట్టు తాండా, ముందరి తాండా, చిన్నమందడి, అల్వాల మీదుగా 18నుండి20 కిమీ దూరం అవుతుందని ఈ నేపథ్యంలో మంత్రి తాండాల ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు వారు పేర్కొన్నారు. గిరిజనుల ఇబ్బందులను తెలుసుకోకుండా మీడియా ముందు అవాస్తవాలు మాట్లాడడం విచారకరమని వారు అన్నారు. తాండాల పట్ల రఘునందన్ రావు విష ప్రచారాన్ని మానుకోవాలని వారు హితవు పలికారు. విలేకరుల సమావేశంలో సర్పంచులు పీనా నాయక్, శ్రీను నాయక్, మన్యం నాయక్, ఎస్టీ సెల్ నాయకులు గోపాల్ నాయక్, కిషన్ నాయక్, రమేష్, జగదీశ్, శ్రీను, జాంప్లా,రాంచందర్, రూప్లా, జల్జ, రమేష్ నాయక్‌లు ఉన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

**పెద్దమందడిలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన ఎంపీపీ మేఘారెడ్డి**



ముస్లింలతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంపీపీ మేఘారెడ్డి

**పెద్దమందడి,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని పెద్ద మందడి ఎంపీపీ మేఘారెడ్డి అన్నారు. గురు వారం మండల కేంద్రంలోని మజీద్‌లో సాయంత్రం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. తెలం గాణలో కుల మతాలకు అతీ తంగా రంజాన్ ఉత్సవాలను జరుపు కుంటారని ఆయన అన్నారు. ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఆయన వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. విందు ఏర్పాటు చేసిన మేఘారెడ్డికి ముస్లింలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్య క్రమంలో సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు ఐ.సత్యారెడ్డి, వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి,సాయిచంద్‌రెడ్డి, సర్పంచులు పెద్దమందడి సర్పంచ్ కె.వెంకటస్వామి, వెల్టూరు సర్పంచ్ ఆర్.శ్రీనివాస్ రెడ్డి, రాధాకృష్ణ, టీఎంఆర్ యువ సేన నాయకులు నందిపేట తిరుతపయ్య యాదవ్, వాకిటి బాలరాజు, సుదర్శన్, శివ యాదవ్, గట్టు యాదవ్, శ్రీనివాసులు,మాజీ సర్పంచ్ బాలచంద్రయ్య తదితరులు ఉన్నారు.



ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ మేఘారెడ్డి

## ఛలో చేవెళ్ల భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**● బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్**



**గండీడ్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో బిజెపి సన్నాహక సమావేశం మండల అధ్యక్షులు ప్రభునాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నెల 23వ తేదీన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేవెళ్ల బహిరంగ సభలో పాల్గొంటున్నారు. కావున గండీడ్ మండలంలోని అన్ని గ్రామాల నుండి ప్రజలు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలి వచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గిరమోని శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు మైపాల్‌గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఆశన్నగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు ఆలేటి నరసింహులు, ఈటె శ్రీనివాస్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు చాకలి బాలయ్య, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు గంగానాయక్, శక్తి కేంద్రం ఇంఛార్జి గొడుగు రాములు, బూత్ అధ్యక్షులు గాజుల రాములు, నవీన్‌కుమార్, చెన్నయ్య,రవి,ఉప్పరి రవిందర్‌లు ఉన్నారు.

## పుస్తక పఠన ద్వారా మేధోసంపత్తిని పెంపొందించుకోవాలి: జిల్లా కలెక్టర్



విద్యార్థినిలకు పుస్తకాలు అందజేస్తున్న కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** గురువారం తన చాంబర్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ద్వారా విద్యార్థినులకు ఇండియాస్ స్ట్రగుల్ ఫర్ ఇండిపెండెన్స్ పుస్తకాలను కలెక్టర్ పంపిణీ చేశారు. భారత స్వాతంత్ర్య పోరాటాలపై రచించిన పుస్తకాలను ప్రతి విద్యార్థి చదివి తెలుసుకోవాలన్నారు. విద్యార్థి దశ నుండే ఇలాంటి పుస్తకాలను చదివి జ్ఞానాన్ని అభివృద్ధి పరచుకోవాలని అన్నారు. అభివృద్ధి చెందుతున్న అంశాలు, శాస్త్రీయత తదితర అంశాలకు సంబంధించిన పుస్తకాలను చదవాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి కృష్ణమాచారి, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుడి ఆత్మహత్యాయత్నం





పెట్రోల్ బాటిల్‌ను లాక్కుంటున్న పోలీసులు, శాలిమియాపై నీళ్లు పోస్తున్న పోలీసులు

**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలో 15వ వార్డుకు చెందిన శాలిమియా వికలాంగుడు. వికలాంగత్వం కింద శాలిమియాకు డబుల్ బెడ్‌రూం అలాట్ అయింది. ఇతని పేరు తొలగించి వేరొక పేరు చేర్చడంతో గురువారం కలెక్టరేట్ కార్యాలయం ముందు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యా యత్నం చేశాడు. గమనించిన పోలీసులు పెట్రోల్ బాటిల్ లాక్కొని అతనిపై నీళ్ల పోశారు. నాకు న్యాయం జరగకపోతే నేను నా కుటుంబం ఆత్మహత్య చేసుకుంటామని శాలిమియా తెలిపాడు.

## శాంతి భద్రతలకు ప్రతి ఒక్కరూ సహకరించాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న పోలీసులు

**మూసాపేట,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిఐ రజితరెడ్డి తెలిపారు.మూసపేట మండల పరిధిలోని తుంకిల్‌పూర్ గ్రామంలో గురువారం స్థానిక ఎస్సై విజయభాస్కర్‌తో కలిసి కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రజితరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రత పరిరక్షణకై పోలీసు వారికి గ్రామస్తులు సహకరించాలని ఎవరైనా అనుమానిత వ్యక్తులు గ్రామంలో కనిపిస్తే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకై ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె తెలిపారు. అనంతరం గ్రామంలో ఇల్లు తిరుగుతూ ఇంట్లో వారి వివరాలు వాహనాల పత్రాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సిఐరజితరెడ్డి, మూసాపేట ఎస్సై విజయభాస్కర్,భూత్పూర్ ఎస్సై భాస్కర్‌రెడ్డి,సిసికుంట ఎస్సై మోహన్‌బాబు, అడ్డాకుల ఎస్సై మాధవరెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం

**మక్తల్,ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మక్తల్ మండలం జక్లేర్ గ్రామ శివాలయం వద్ద గురువారం కందూరి సురేఖ కందూరి వెంకటేష్ దంపతులు 500ల మంది భక్తులకు అ్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.నర్సింలు, గురుస్వాములు, భీమ్‌సేన్, టెలిఫోన్ గోపాల్, జక్లేర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 22 నుండి మే 6వ తేదీ వరకు సమ్మర్ క్యాంప్

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** ఈనెల 22 నుండి మే 6వ తేదీ వరకు నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ఉట్కూర్‌లో స్పార్క్‌లెస్ సమ్మర్ క్యాంపు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ సునిత తెలియజేశారు. ఈ క్యాంపు ఆరంభ పోస్టర్‌ను నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం జిల్లా కో ఆర్డినేటర్ దేవసేన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఈనెల 22 నుండి మే 6వ తేదీ వరకు నిర్వహించే సమ్మర్‌క్యాంపులో లైఫ్ స్కిల్స్, వేదిక్ మ్యాథ్స్, ఆర్ట్‌క్యాంపు, పబ్లిక్ స్పీకింగ్ అండ్ యాంకరింగ్‌అనే అంశాలపైన మహబూబ్‌నగర్ ప్రాంతీయ వివిధ ఎస్సీ గురుకుల విద్యార్థినిలు 200ల మందికి శిక్షణ తరగతులు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ఉట్కూర్‌లో నిర్వహించనున్నట్లు,ప్రాంతీయ సమన్వయాధికారి ఫ్లోరెన్స్ రాణి క్యాంపు కమాండర్‌గా, క్యాంపు కో కమాండర్‌గా ప్రిన్సిపాల్ సునిత వ్యవహరించనున్నట్లుగా జిల్లా కో ఆర్డినేటర్ దేవసేన తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ అమల చేయాలి

**మక్తల్,ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సిపిఎస్)ను రద్దుచేసి ఉద్యోగ విరమణ తర్వాత భద్రత కల్పించే పాత పెన్షన్ విధానాన్ని అమలు పరిచే బాధ్యత పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానిదే అని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మక్తల్ మండల గౌరవ అధ్యక్షులు భీంరెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు రవిందర్, రాకేష్ అన్నారు. ఇటీవల ఢిల్లీ, రాజస్థాన్, పంజాబ్, చత్తీస్‌ఘడ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు సిపిఎస్ విధానం వదిలి పాత పెన్షన్ విధానం వైపు కొనసగుతున్న విషయాన్ని వారు గుర్తు చేశారు. ఇదే దిశగా ఉపాధ్యాయ ఉద్యోగులురాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సినఅవసరం ఎంతో ఉందన్నారు. సిపిఎస్ విధానం రద్దు తర్వాత ఉద్యోగికి రావాల్సిన అన్ని రకాలఆర్థిక లాభాలను కేంద్ర ప్రభుత్వంనుండి రాబట్టుకోవాల్సిందే అన్నారు.